18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 22 సెప్టెంబర్ 2024 పేజీలు : 10

# రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



★ జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21)ః జిల్లా పోలీస్ అధి కారులందరు రోడ్ ఆక్సిడెంట్‌లపైనా ప్రత్యే కమైన దృష్టి పెట్టి ఆక్సిడెంట్‌లు జరగ కుండా జాగ్రతలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి కే.నారాయణ రెడ్డి పేర్కొ న్నారు. శనివారం పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ మిగతా 3లో

# కన్హాశాంతి వనంలో రెండోరోజుకు చేరిన యువజన సదస్సు

★ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పలువురు ప్రముఖులు





నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21): నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనంలో కామన్వెల్త్, యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కంబాట్ డిజర్టిఫి కేషన్, తెలంగాణ ప్రభుత్వం, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహ కారంతో నిర్వహిస్తున్న యువ జన సదస్సు శనివారం రెండో రోజుకు చేరింది. రామ చంద్ర మిషన్ అధ్యక్షులు దాజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయీస్ శాఖ మంత్రి నలమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దాజీ నేతృత్వంలో సామూహిక హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన సమావేశం జరిగింది. మిగతా 2లో

# వివక్షకు తావులేని సమాజ స్థాపనకు కృషి చేయాలి

▶▶ అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలి ▶▶ గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం ప్రాముఖ్యతను కళాబృందాల ద్వారా అవగాహన కల్పించాలి ▶▶ తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21)ః సమాజ మార్పులో భాగంగా ప్రజల్లో సమానత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షన జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల అత్యాచారాల కేసులకు సంబంధించిన విషయాలపై సమీక్షించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మాట్లాడుతూ... నేర ప్రవృత్తి, వివక్షకు తావులేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మిగతా 2లో



# బాలాపూర్ చౌరస్తాని కనీ వినీ ఎరగని రీతిలో అభివృద్ధి చేసుకుందాం

బాలాపూర్ చౌరస్తాను సందర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 21): మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో బాలపూర్ చౌరస్తానీ కాని విని ఎరగని రీతిలో అభివృద్ధి చేసుకుందామని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో గత కొద్దిరోజుల నుంచి ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉన్నందున బాలాపూర్ చౌరస్తాలో శనివారం ఉదయం 7 గంటల నుండి నలుమూలల సంబంధిత మున్సిపల్ అధికారులు పోలీసు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... బాలాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా కొత్త సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నలమూలల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఆమె సూచించారు. గత ప్రభుత్వం బాలాపూర్ చౌరస్తాలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేసీఆర్ బి ఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ఆపేసి అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆమె తెలిపారు. అదేవిధంగా ముందు ముందు బాలాపూర్ చౌరస్తాను కానీ విని ఎరగని రీతిలో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ట్రాఫిక్ రహిత బాలాపూర్ చౌరస్తాగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చంద్రశేఖర్ గుప్తా, మేయర్ ఎం దుర్గా, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అభిమానులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రిబుల్ ఆర్ విషయంలో బిఆర్ఎస్ ఆరోపణలు నిరూపించాలి

▶▶ అలైన్‌మెంట్ మార్పుపై ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న బిఆర్ఎస్ ▶▶ ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పులో తనకెలాంటి సంబంధం లేదు : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21): రీజనల్ రింగ్‌రోడ్డు కు సంబంధించి సర్వే మార్కింగ్, అలైన్‌మెంట్ మార్పు విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజలను తప్పుదోవపట్టించేలా తనపై, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు. ట్రిబుల్ ఆర్ పై కల్వకుర్తి ప్రాంతంలో ఎమ్మెల్యే అలైన్‌మెంట్ మార్పు చేయించారన్న బిఆర్ఎస్ మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపణపై శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఘాటుగా స్పందించారు. ఈ మేరకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రిపై, తనపై చేసిన ఆరోపణల్లో నిజాలుంటే నిరూపించాలని డిమాండ్ చేశారు. మిగతా 2లో

# షాబాద్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 21 ) :షాబాద్ తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ శశాంక్. శనివారం సందర్శించారు అనంతరం భూ సమస్యల ధరణి రిజిస్ట్రేషన్ లను తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులను పెండింగ్లో లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నరెడ్లగూడ పెద్దవేడు గ్రామాలకు సంబంధించిన సర్వే నెంబర్లు కొంత సమస్య ఉందని తాసిల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పూర్తి వివరాలు తయారు చేసి ప్రపోజల్ పంపాలని చెప్పారు. మిషన్ భగీరథ నీటి సరఫరాల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. జిపి లో ఇంటి పన్నులు వసూలు చేయాలన్నారు సిజేనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని సూచించారు. పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలన్నారు. రెండు ప్రభుత్వ దావకానాలు ఉన్నాయని వాటిని ఈ మధ్యకాలంలోనే అమెజాన్ సహకారంతో అభివృద్ధి చేయడం జరిగిందని అధికారు లు కలెక్టర్ వివరించారు. ఆయన వెంట చేవెళ్ల ఆర్డీవో సాయిరాం తాసిల్దార్ ఎండి అన్వర్ ఎంపీడీవో అపర్ణ డిప్యూటీ తాసిల్దార్ మధు సిబ్బంది ఉన్నారు.

# మండలంలో అన్ని గ్రామపంచాయతీలలో బోగస్ ఓట్లను తొలగించాలి

### కేశంపేట్ మండల తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన బిజేపి నేతలు



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21): మండలంలో అన్ని గ్రామ పంచాయతీల గ్రామాల లో బోగస్ ఓట్లను తొలగించాలని మండల తాసిల్దార్ కు ఎండిఓ కు వినతి పత్రం ఇచ్చిన న మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రఘురాములగౌడ్, మండల ఓబీసీ మొర్చ అధ్యక్షులు ఉడుత హరికృష్ణ, పాండు రంగా రెడ్డి వారు మాట్లాడుతూ.. మండల గ్రామాలలో కొందరు ఓటర్లు ఇతర ప్రాంతాలలో మరియు హైదరాబాదులో ఉద్యోగాలు వ్యాపారాలు చేస్తూ, అక్కడే స్థిరపరి ఓటర్లుగా ఉన్నారు. అలాంటి వారు చాలామంది గ్రామాలలో ఇక్కడ ఓటర్లుగా ఉన్నారు. మరియు కొంతమంది వ్యాపారస్తులు మండల పరిధిలో భూములు కొనుగోలు చేసి గ్రామాలలో అప్పట్లో ఓటర్లుగా నమోదు చేయించుకున్నారు. అలాంటి ఓటర్లను ఒకే చోట ఉంచాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు.

## చిలుక మధుసూదన్ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానం

### మాజీ రమావత్ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 21): ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యువకుడు, పేదల పెన్నిధి, ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నమ్మిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో అతిపెద్ద మార్కెట్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన చిలుక మధుసూదన్ రెడ్డి కి తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో యాచారం మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్, సిహెచ్ భాస్కర్ చారి, మారేడుపల్లి మల్ రెడ్డి, రంగారెడ్డి, లింగారెడ్డి ఘనంగా సన్మానించారు. అబ్దుల్లాపూర్మెట్, యంజాల మున్సిపాలిటీ, హయత్ నగర్ రైతులకు సేవ చేసే అవకాశం కల్పించిన ఘనత ఎమ్మెల్యేకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

## తిమ్మాపూర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం



కొత్తూరు, మేజర్ న్యూస్ (సెప్టెం బర్ 21): కొత్తూర్ మండలం చేగూర్ రోడ్డు తిమ్మాపూర్‌లో శనివారం రాష్ట్ర నీటి పారు దలశాఖ, సివిల్ సప్లయీస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. నందిగామ మండలం కన్హాశాంతి వనంలో నిర్వహించే సదస్సుకు హాజరయ్యేందుకు వెళ్తున్న మంత్రికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఎదురేగి మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్, పలువురు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## నార్సింగిలో స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

### - మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) : నార్సింగి మున్సిపాలిటీలో స్వచ్ఛతకు ప్రత్యేకంగా దృష్టి సారించడం జరుగుతుందని మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిదిలో మాస్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో స్వచ్ఛతపై ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశామన్నారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా స్వచ్ఛత కార్యక్రమాన్ని మరింత చొరవతో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, డీఈ, ఏఈ, ఎన్జీవో, వేస్ట్ వెంచర్స్ ఎంప్లాయిస్ మహిళా గ్రూప్, ఇతర ఎన్జీవోలు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవపై విద్యార్థులకు అవగాహన





జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21):స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జల్ పల్లి మున్సిపల్ అధికారులు, స్థానిక 18 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మినారాయణతో కలిసి శనివారం శ్రీరామ కాలనీ, రామ్ రామ్ స్కూల్ లోని విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు స్వచ్ఛత హి సేవలోని అక్షరాల మాదిరిగా నిలబెట్టి, విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు స్వచ్ఛందంగా స్కూల్ ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ప్రజలకు, విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పిస్తు, అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఆర్ విషయంలో బిఆర్ఎస్ ఆరోపణలు నిరూపించాలి

**మొదటిపేజీ తరువాయి...** తాను రియల్ వ్యాపారం చేయనని, తనకు కుటుంబ వారసత్వంగా సంక్రమించిన భూములే ఉన్నాయని, ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై తాను గాని, తన కుటుంబీకులు గాని ఎలాంటి భూ కొనుగోళ్ళు చేయలేదని వివరించారు. బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారంతో కాంగ్రెస్‌పై బురదజల్ల జూస్తున్నా ఆ పార్టీని ప్రజలు విశ్వసించేస్థితిలో లేరని కసిరెడ్డి పేర్కొన్నారు. ట్రిబుల్ ఆర్‌కు సంబంధించి సర్వే జరుగుతున్న విషయంపై తాము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళగా ఇంకా ఫైనల్ కాలేదని, సర్వేలు కొనసాగుతున్నాయని ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని సి.ఎం రేవంత్‌రెడ్డి భరోసాఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అధికారం కోల్పోయి నిరాశలో ఉన్న బిఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవపట్టిస్తూ కాంగ్రెస్‌ను బద్నామ్ చేయచూస్తున్నప్పటికి వారు కల్వకుర్తి ప్రాంత అభివృద్ధిని కోరుకుంటున్నారో లేక అభివృద్ధి నిరోధకులుగా పనిచేస్తారో తేల్చుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి కోరారు.

## కన్హా శాంతి వనంలో రెండోరోజుకు చేరిన యువజన సదస్సు

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దాజీ, ఇతర ప్రముఖులతో కలిసి కన్హా శాంతి వనంలో మొక్కలు నాటారు. తదనంతరం జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శాంతియుతమైన, సామరస్యపూర్వకమైన జీవితాలుగా మార్చుకునేందుకు హార్ట్ ఫుల్‌నెస్ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కేంద్రం భవిష్యత్తులో ప్రపంచ ప్రమాణాలకు తగినట్లుగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మికత, ప్రపంచంలో సామరస్యం, ధ్యానం, కాలుష్య రహిత ప్రపంచానికి ఇది ఒక మైలురాయిగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఇతర ప్రముఖులు మాట్లాడారు. ఈ సదస్సుకు సుమారు 8యోగా సంస్థల విద్యార్థులకు యోగ శిక్షణా తరగతులను నిర్వహించారు. విద్యార్థులు హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానం, క్రీడలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ది ఎన్విరాన్‌మెంట్ డిప్యూటీ చైర్మన్ డాక్టర్ హమ్దాన్ అల్‌షార్,దక్షిణాసియా, ప్రపంచ బ్యాంకు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దజాయెద్, మార్టిన్ రైజర్,సుశీల్ రామ్ కామన్వెల్త్ సెక్రటేరియట్‌లో సలహాదారు పౌలా పాడ్రినో విలేలా, జెన్నిఫర్ లార్సన్, ప్రముఖ చిత్రనిర్మాత శేఖర్ కపూర్, నటి తాన్య మాణిక్తలా తదితరులు పాల్గొన్నారు.

## వివక్షకు తావులేని సమాజ స్థాపనకు కృషి చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలని ఆయన తెలిపారు. అత్యాచార కేసులకు సంబంధించి పోలీస్ అధికారుల సహకారం తీసుకుంటూ సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డివిఎంసి సభ్యులకు సూచించారు. దళితులు ఎలాంటి వివక్షకు గురికాకుండా, వారిలో మనస్తర్యాన్ని పెంపొందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం ప్రాముఖ్యతను కళాబృందాల ద్వారా అవగాహన కల్పించాలని ఆయన అధికారులు సూచించారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావునీయకుండా నిష్పక్షపాతంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని అతి తొందరలో ఇవ్వడం జరుగుతుందని సభాపతి హామీ ఇచ్చారు. జిల్లాలో కేసులను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా డివిఎంసి సమావేశాలు నిర్వహించాలని సభాపతి అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లో సూచిక బోర్డులను ప్రదర్శింపచేయాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి పోలీస్, రెవెన్యూ అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఎస్సీ , ఎస్టీల భూ సమస్యలపై దృష్టి సారించి పరిష్కార దిశగా పనిచేయాలని సభాపతి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్ , డిఎస్సిడిఓ మల్లేశం, డిబీసీడిఓ ఉపేందర్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎఫ్ఓ వెంకన్న, డీఎస్ఓ మోహన్ బాబు, కమిటీ సభ్యులు అనంతయ్య, జగదీష్, దస్తప్ప, కిరణ్ రోనాల్డ్, సురెందర్‌లు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) : వట్టినాగులపల్లి గ్రామంలోని అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపంలో వినాయకుడి లడ్డు ప్రసాదాన్ని రూ. 4.40 లక్షలకు దక్కించుకున్న ధారా శ్రీను గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) :

# 2.75 లక్షల ధరపలికిన మహాగణపతి నగర్ కాలనీ గణపతి లడ్డు

**● వేలంపాటలో లడ్డును కైవసం చేసుకున్న బాద శ్రీనివాస్ దంపతులు**

మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల మహాగణపతి నగర్ కాలనీలో గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఉత్సవాల సందర్భగా ప్రతి రోజు గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేశ్ ఉత్సవాల ముగింపు సందర్బంగా మండపం వద్ద జరిగిన గణనాధుని లడ్డు వేలం పాటలో పలువురు భక్తులు పాల్గొన్నారు. చివరగా లడ్డును రెండులక్షల 2.75 లక్షల రూపాయలకు కాలనీ వాసి బాద శ్రీనివాస్ చంద్రలేఖ దంపతులు వేలం పాటలో కైవసం చేసుకున్నారు. లడ్డును దక్కించుకున్న బాద శ్రీనివాస్ చంద్రలేఖ దంపతులకు కాలనీవాసులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు జంగారెడ్డి. ఉమారెడ్డి, జీవన్, నర్సింహగౌడ్. పరమేశ్. కుర్మన్న, కృష్ణారెడ్డి, బాదల వారిక. రీతురాజ్, తదితరులు పాల్గొన్నారు.



లడ్డును కైవసం చేసుకున్న బాద శ్రీనివాస్ దంపతులు

## కీసర గుట్ట శ్రీ రామ లింగేశ్వర స్వామిని దర్శించుకున్న డిఎం హెచ్వో డా.టి.రఘునాథ స్వామి



కీసర,మేజర్ న్యూస్(సెప్టెంబర్,21):జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:టి.రఘునాథ స్వామి కుటుంబ సభ్యుల తో కీసర గుట్ట శ్రీ భవాని రామ లింగేశ్వర స్వామి ని దర్శించుకొని,స్వామి వారి అభిషేకం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కుటుంబ సభ్యులను పూర్ణ కుంభం తో స్వాగతం పలికి,స్వామి వారి శేష వస్త్రం తో సన్మానించి,వేద ఆశీర్వవచనం అందించి ,స్వామి వారి ప్రసాదం అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తాటకం లక్ష్మణ్ శర్మ,ఇఓ కట్టా సుధాకర్ రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో పౌష్టికాహార లోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి**



కీసర,మేజర్ న్యూస్(మేజర్ న్యూస్):పోషణ మాసం సందర్భంగా తేది 01.09.2024 నుండి 30.09.2024 వరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం రోజు నాగారం మున్సిపల్‌లోని 18వ వార్డు ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశంలోని చిన్నారుల్లో మరియు గర్భిణీ స్త్రీలు బాలింతలకు పౌష్టికాహార లోపం లేకుండా ఉండటానికి పోషణ్ అభయన్ అనే కార్యక్రమం ప్రవేశ పెట్టారు.ఈ పథకం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా (7) మంది గర్భిణీ స్త్రీలకు చైర్మన్ చంద్రా రెడ్డి ఒక్కొక్కరికి రూ 1000/- చొప్పున ఇచ్చి సామూహిక శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ సీడీపీఓ శారద, మున్సిపల్ మేనేజర్ చంద్ర శేఖర్, కౌన్సిలర్స్ హరిబాబు, శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్స్, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో నేడు విద్యుత్ అంతరాయం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21)ః వికారాబాద్ పట్టణంలో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని వికారాబాద్ డిఈ సంజీవ్ పేర్కొన్నారు. విద్యుత్ మరమత్తులో భాగంగా నేడు ఉదయం 08.30గంటల నుండి మధ్యాహ్నం 03.00 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**● జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి**



*మొదటిపేజీ తరువాయి...* పెండింగ్‌లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తి చేయాలని అట్టి కేసులను డిఎస్‌పి మరియు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు దృష్టి సారించి వాటిని వెంటనే పూర్తి చేయాలని, పోలీస్ అధికారులందరు రోడ్డు ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు కేసులను తగ్గించుట పైన మైయు తమ తమ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సిసిటివి ల ఏర్పాటు, వెహికిల్ చెకింగ్, డ్రంక్ – డ్రైవ్ చెకింగ్, మట్కా ,జూదం లాంటి అసాంఘిక కార్యకలపాలపైనా ఎన్ఫోర్మెంట్ వర్క్ పెంచాలన్నారు. ఆక్సిడెంట్‌లు, ఆత్మహత్యలు జరుగకుండా గ్రామాలలో పట్టణాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. 5ఎస్ పద్ధతిని ప్రతి పోలీస్ స్టేషన్‌లో పాటించాలని, నిర్లక్ష్యం వహించకూడదని కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌లోని ప్రతి యొక్క జబీనిఇ·బితినీనిజీజూ వెర్టికల్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్‌బిడబల్యూ లు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. పాత నేరస్థులు, రౌడీ షీటర్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కౌన్సెలింగ్ లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్‌పి గారు తెలిపినారు.పోలీస్ స్టేషన్ లలో నమోదైన గ్రేవ్ కేసులలో నిందితులకు తప్పని సరిగా శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలని, మహిళలపైనా జరుగుతున్నా నేరాలు, ఎస్‌సి,ఎస్‌టి సంబంధిత లాంటి నేరాలపైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని,డైల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, తాండూర్, పరిగి మరియు వికారాబాద్ డిఎస్‌పి, జిల్లా ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు, జిల్లా ఎస్ఐ అధికారులు,ఆర్ఐలు,ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య రిపోర్టర్ వెంకట్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



పెద్దేముల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ఃపెద్దేముల్ సూర్య దినపత్రిక విలేకరి జనగాం వెంకట్ రెడ్డి అమ్మమ్మ పద్మమ్మ శనివారం ఉదయం మృతి చెందారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి పద్మమ్మ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పార్థివ దేహానికి నివాళ్లు అర్పించారు. అనంతరం వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం

**● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



విరాళం మందిస్తున్న స్థానిక నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21):ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండలం పరిధిలోని ఘనపూర్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం తను అందుబాటులో లేకపోవడంతో స్థానిక నాయకుల ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్ల వెంకట్, కురుమ సంఘం అధ్యక్షులు వార్ల శివలింగం, బిజ్జారం రాములు, కోమటి ప్రభు, బాలవర్ధన్ రెడ్డి, మేకల హనుమంతు, మల్క రాములు, మిద్దె కిష్టయ్య, భరత్ సింహారెడ్డి, వార్ల బీరయ్య, వార్ల చిన్న బీరయ్య, లేగల బాలయ్య, ల్యాగల వెంకటయ్య, బోరం నరసయ్య, కోమటి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21): కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు తుప్పలి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత ఏకరూప దుస్తులను విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ద్వారా కన్న తల్లిదండ్రులతోపాటు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భారతమ్మ, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, గౌడ సంఘం అధ్యక్షులు అమృతయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు వెంకట్రాములు గౌడ్, చెన్నయ్య, రామయ్య, చెన్నయ్య, శ్రీనయ్య, మొగులయ్య, గోపాల్, శ్రీనివాస్, రాఘవేందర్, నరసింహు లు, కేశవులు, రాములు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడులు

**● 7గురిపై కేసు నమోదు ● కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి**



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21): కుల్కచర్ల మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ శివారులోని వైకుంత దామం దగ్గర పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్కోర్స్ బృందం, స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి దాడిచేసి పేకాట ఆడుతున్న 7గురిపై కేసు చేయడం జరిగిందని కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ దాడిలో 7వేల 6వందల రూపాయల నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వం నిషేధించిన పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా విజయభాస్కర్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎంపిక జరిగినట్లు శనివారం ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా విజయ భాస్కర్ రెడ్డి,వైస్ చైర్మన్‌గా లింగంపల్లి అశోక్ ముదిరాజ్ ఎంపికయ్యారు.కమిటీ సభ్యులుగా బాబు నాయక్, మహమ్మద్ షమీం పాషా,అంజయ్య,సాయిలు, ప్రతాప్,జైపాల్,శోభ, రవీందర్, రమేష్, సాయన్న అమరేశ్వర్,రవీందర్ రెడ్డి,లను సభ్యులుగా ఎన్నుకున్నారు.

చైర్మెన్ విజయ భాస్కర్ రెడ్డి ,



వైస్ చైర్మన్ అశోక్ ముదిరాజ్

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21): కందుకూరు మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రభుత్వ, ప్రైవేట్ 40 మంది ఉపాధ్యాయులకు ఎంపీడీవో సరిత, ఎంఈఓ మనోహర్ ల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సరిత.... మాట్లాడుతూ... అన్నింటిలో ఉత్తమమైనటువంటి వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని.. ఈ వృత్తి ద్వారా అన్ని రంగములలో ఉన్నటువంటి నిష్ణాతులను తయారు చేయవచ్చని ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు. తన చిన్ననాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయుడుగా పనిచేసిన తన తండ్రి గారి ఆశీస్సులతో ఈరోజు తను ఇక్కడ ఉన్నట్టుగా సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి భవిష్య తరాలను నిలబెట్టే గొప్ప వ్యక్తులందరిని తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన ఎంఈఓ మనోహర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్ , టీఎస్ యుటిఎఫ్ మండల కార్యదర్శి బుగ్గ రాములు ఎస్ టి యు సంఘ కార్యదర్శి వెంకటేశం ట్రస్మా అధ్యక్షులు బైరు కొండల్ రెడ్డి, సెక్రటరీ రఘురాం రెడ్డి,పాల జనార్దన్, రాజు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు, ఐ ఈ ఆర్ పి లు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

**– బీజేవైఎం జిల్లా అధ్యక్షులు టి యాదీష్ – తుక్కుగూడలో రక్తదాన శిబిరం**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 21) : భారత దేశ ప్రదాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ పక్వాద కార్యక్రమములో భాగంగా తుక్కుగూడ మున్సిపాలీటీ బస్టాండ్ దగ్గర బీజేవైఎం జిల్లా శాఖ అద్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు,రక్తదాన శిభిరం హెల్త్ చెకప్,ఏర్పటు అవరం ఉన్నవాళ్లకు ఫ్రీ కంటి ఆపరేషన్ లు చేయించబడున్నాని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు యాధిష్ తెలిపారు. శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా యాధిష్ మాట్లాడుతూ... ప్రజలందరు ఉచిత కంటి పరీక్షలు, రక్తదాన శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఓబీసీ మోర్చాజాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బోక్క నరసింహారెడ్డి , బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్, బీజేపీ కిసాన్ మొర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్య గౌడ్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ళ వీరేందర్ గౌడ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్,రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బూర దిలీఫ్‌గౌడ్, దేవేందర్‌నాయక్, వెంకటేష్,పాల్గొన్నారు

## అదికారులపై ప్రభుత్వం చర్య తీసుకోవాలి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని మండల పరిషత్‌కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమావేశంలో పాల్గోన్న అధికారులపై ప్రభుత్వం చర్య తీసుకోవాని టిఆర్ఎస్ ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాక నిర్వహించిన సమావేశం అధికారికంగా జరిగిందా ? కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహిస్తే అధికారులు వెల్లారా ? అని ప్రశ్నించారు. ఒక వేళ అధికారికంగా జరిగితే అక్కడ ఎలాంటి ప్రోటోకాల్ ఉంది అనేది అధికారులు స్పష్టం చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో స్టేజ్ మీద కూర్చున్న వ్యక్తులు ఏ హోదాలో అక్కడ కూర్చున్నారో సమాదానం చెప్పా లన్నారు. ఆశా వర్కర్లను, ఆయాలను కింద కూర్చోపెట్టి ఆడప డచు లను అవమానపరిచారన్నారు. చాలీ..చాలని వేతనాలతో ప్రజలకు సేవ చేస్తున్న వారికి ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ఇందుకు బాద్యులైన అధికారులపై ప్రభుత్వం చరర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21):కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా గాంధీభవన్ లో చేనేత విభాగం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్, మాజీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి. ఈ సందర్భంగా మాట్లాడుతూ. స్వాతంత్రం సమరయోధుడు, తెలంగాణ రాష్ట్రం కోసం తన సర్వస్వం అర్పించిన గొప్ప త్యాగశీలి కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భోగ జగదీష్, నర్సింగ్, కళ్యాణ్, కరుణశ్రీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ భూమికి హెచ్చరిక బోర్డులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21):మామిడిపల్లి గ్రామంలోని దేవాలయ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలందరిపై ఉందని మామిడిపల్లి గ్రామ దేవాలయాల కమిటీ చైర్మన్ ఎడ్ల వాసుదేవా రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండల్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లి గ్రామం శ్రీ రంగనాయక స్వామి దేవస్థానానికి చెందిన భూములలో రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్, బాలాపూర్ మండల ఎమ్మార్వో, రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్, తూర్పు విభాగం ఇన్స్పెక్టర్ సూచనల మేరకు రంగనాయకుల స్వామి ఆలయానికి సంబంధించి సర్వేనెంబర్ 99/2 15ఎకరాల 23 గుంటల భూమిలో తెలంగాణ ప్రభుత్వ, దేవాదాయ,ధర్మదాయ శాఖ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మామిడిపల్లి గ్రామానికి చెందిన ఆలయ భూములను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రభుత్వం తరఫున ఆలయ భూములకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వై శ్రీనివాస్ రెడ్డి, ఎల్ మురళీకృష్ణ, మామిడిపల్లి గ్రామ దేవాలయల కమిటీ చైర్మన్ ఎడ్ల వాసుదేవరెడ్డి, గ్రామ పెద్దలు ధర్మారెడ్డి, రంగనాయక స్వామి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కడ్తాల్ గ్రామకమిటికి మాజీ ప్రజాప్రతినిధుల అభినంధనలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21): కడ్తాల్ బిఆర్ఎస్ గ్రామ నూతనకమిటి ఎన్నికను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్, కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, కర్కల్‌పహాడ్ తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్‌లచ్చిరాంనాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ కడ్తాల్ గ్రామకమిటి నూతన అధ్యక్షులుగా కడారి రామకృష్ణ,, ఉపాధ్యక్షులుగా గూడేపు మహేష్, మీడియా కోఆర్డినేటర్‌గా ఎర్రోళ్ల రాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ నూతనకమిటి నాయకులను మాజీ జడ్‌పిటిసి, మాజీ సర్పంచ్, ఇతర నాయకులు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ మార్కెట్‌కమిటి డైరెక్టర్ లాయక్‌అలి, మాజీ వార్డు సభ్యులు మహేష్., రామచంద్రయ్య బిఆర్ఎస్ నాయకులు జోగు వీరయ్య, మంగళపల్లి నర్సింహ్మా,లక్ష్మణాచారి, సిద్దిగారి వెంకటేష్., మహేష్ , శ్రీకాంత్, ఈర్షద్, అంజి, జంగయ్య తదితరులు. పాల్గొన్నారు.

# మణికొండలో స్వచ్ఛత హిసేవా కార్యాక్రమం



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21): మణికొండ మున్సిపల్‌లోని స్వచ్ఛతసహి 2024 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్‌లోని 13వ వార్డు శివాజీ నగర్‌లో జివివి పాయింట్ వద్ద చెత్తను బయట వెయ్యకుండా ముగ్గులు వేసి సెల్ఫి పాయిం ట్ ఏర్పాటు చేశారు. అంతే కాకుండా లక్ష్మీనగర్ బటర్ ఫ్లై పార్కు యందు వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేం దర్‌రెడ్డి, కౌన్సిలర్ యాలల లావణ్య, శ్వేతబాల్‌రెడ్డి, కో అప్షన్ సభ్యులు జొన్నాడ లక్ష్మి, కాలనీవాసులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తల్లి దండ్రుల ప్రోత్సాహం ఎంతో ముఖ్యం



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21): విద్యా ర్థులకు తల్లి దండ్రుల ప్రోత్సా హం ఎంతో ముఖ్యం అని రామక్రిష్ణారెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని ప్రభుత్వం ఉన్నతపా ఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ప్రధానో పాధ్యా యులు దశరథ్ ఆద్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిధిగా మున్సిపల్ నాయకులు కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని తల్లిదండ్రులతో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విన్న విద్యార్థులు ఇంటి దగ్గర కూడా చదివే విధంగా తల్లిదండ్రులు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలపై లేవనె త్తడంతో వెంటనే అధికారులతో కలిసి పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏర్పుల కుమార్, గంఘాధర్, శ్రవన్‌కుమార్, ఆరిఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యం

**★బిజెపి మాజీ సర్పంచ్ నడికుడి యాదగిరి**



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 21):దేశాభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని బడంగ్పేట్ మున్సి పల్ కార్పొరేషన్ బడంగ్పేట్ మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలోని భారతీయ జనతా పార్టీ సభ్యత్వం నమోద కన్వీనర్ మాజీ బడంగ్పేట్ సర్పంచ్ నడికుడ యాదగిరి ఆధ్వర్యంలో శనివారం నాడు బిజెపి సభ్యత్వ నమోదు 2024 కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. బడంగ్పేట్ శాఖ బిజెపి సభ్యత్వ నమోదు కన్వీనర్ గా చిత్రం శ్రీనివాస్ నీ కో -కన్వీనర్లుగా కుంటి భాస్కర్, బంగారు రాహుల్ ని నియమించారు. అనంతరం నడికుడ యాదగిరి మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ అని మరి అలాంటి పార్టీలో భాగస్వామ్యులై వికసిత్ భారత్ లక్ష్య సాధనకై మనమంతా కృషి చేయాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ క్లస్టర్ లోని తొమ్మిదవ డివిజన్లో మొన్న జరిగినటువంటి పార్లమెంటు ఎన్నికల్లో తిరుగులేని శక్తిగా అతి పెద్ద పార్టీగా ప్రజలు గుర్తించారని, ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపే ఉన్నారని తెలిపారు. మన మందరం ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా వారి వద్దకు వెళ్లే మంచి అవకాశాలు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేటర్ అనిత ప్రభాకర్, సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి, బిల్దే రాజు, నారాయణరావు, తీగల సురేందర్ రెడ్డి,మోర లోకం, మహేందర్ ముదిరాజ్, చిత్రం శ్రీనివాస్, సామ సుధాకర్ రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, దేశపాక జగన్, లాలా సందీప్, బంగారు సురేష్, బంగారు రాజకుమార్, గుర్రం వంశీ రెడ్డి, ముదిగొండ దేవేందర్, బంగారు రాహుల్, రాజా, సాహిల్ శరత్,చంద్ర,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలలో తీవ్రమైన పోషకాహార లోపం అంశంపై ఒక్కరోజు శిక్షణ



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21)ః మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి మాతా శిశు సంరక్షణ పిల్లల పోషణ మరియు పిల్లలలో తీవ్రమైన పోషకాహార లోపం, అంశంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి బి.కృష్ణవేణి మాట్లాడుతూ... ఈ శిక్షణ కార్యక్రమంలో ఎవరైతే భాగస్వాములు అయినారో ఇక్కడ నేర్చుకున్న అంశాలు కింది స్థాయికి వారికి తీసుకెళ్లి పిల్లల్లో అతి తీవ్ర మరియు తీవ్ర లోప పోషణ లేకుండా చేయడమే కాక ఐసిడిఎస్ సీన్ స్కీం ద్వారా అనుబంధ పోషకాహార కార్యక్రమం అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని దానిలో భాగంగా మన జిల్లాలో చాలామంది పిల్లలు 0-5 సంవత్సరాల పిల్లలలో వారి సాధారణ ఎదుగుదలకు చేరుకోవడంలో పోషణకు అడ్డంకింగా మారింది. కావున పిల్లల్లో పోషణ రూపుమాపడానికి లేదా తగ్గించడానికి ప్రభుత్వం అనుబంధ పోషకాహారం అమలు చేయడం జరుగుతుందన్నారు. దీని కోసమే మహిళ అభివృద్ధి శిక్ష సంక్షేమ శాఖ మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖసంయుక్తంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రం వారిగా గుర్తించబడిన అతి తీవ్ర పోషణ లోపం, తీవ్ర పోషణ లోపం పిల్లల ఒక జాబితాను రూపొందించి అటువంటి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ప్రత్యేకమైన ఆహారం మరియు బాలామృతం ప్లస్ ఇవ్వడం జరుగుతుందని సప్లిమెంటరీ సూపర్వైజ్డ్ ఫీడింగ్ ప్రోగ్రామ్‌కార్యక్రమం ద్వారా పోషణ లోపం ఉన్న పిల్లల్ని గుర్తించడం అతితీవ్ర పోషణ లోపం, తీవ్ర పోషణ లోపం తక్కువ బరువున్న పిల్లలుగా వర్గీకరించడం ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ఎంత సప్లమెంటరీ న్యూట్రిషన్ ఇవ్వడం , మరియు అనుబంధ పోషకాహారం ఇవ్వడం అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లల్ని ఎన్ ఆర్ సి సెంటర్‌కి రిఫర్ చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది. గ్రామీణ ఆరోగ్య పోషకాహార కార్యక్రమం ద్వారా ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఎత్తు బరువు చూడడం అతి తీవ్ర పోషణ లోపం మరియు పోషణ లోపం ఉన్న పిల్లల్ని గుర్తించేందుకే గ్రామ వార్డుల వారిగా అంగన్వాడి టీచర్, ఆశ కార్యకర్త ఏఎన్ఎం కలిసి కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ కన్సల్టెంట్ (ట్రైనర్‌గా) విచ్చేసిన నరసింహారావు మాట్లాడుతూ... పిల్లల్లో ఎత్తు బరువు, మరియు రక్తహీనత నివారించడానికి ఎవరైతే పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకి గుర్తించడం మరియు వారికి అనుబంధ పోషకాహారం ఇచ్చే విధంగా కృషి చేయాలని పిల్లల్లో ముఖ్యంగా ఐదు అంశాలపై అవగాహన కల్పించాలని అందులో న్యూట్రిషన్, హెల్త్, వాటర్ ఐజినిక్ ఎన్విరాన్మెంట్, డొమెస్టిక్ వైలెన్స్ పై అంశాలు పిల్లలు ఎదుగుదలలో ప్రభావితం చేస్తాయని వాటిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిల్లల్లో పోషకాహార లోపం తగ్గించడానికి బాలామృతం ప్లస్ ఉపయోగపడుతుందని ఇదే విషయమై పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. ముఖ్యంగా ఆరు నెలల నుండి 59 నెలల మధ్య వయసున్న పిల్లలకు సరైన పోషకాహారం, సరైన వైద్యం అందించడం ద్వారా మరియు పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహారం పిల్లలకు అనారోగ్యాల గురికాకుండా మంచి పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం ద్వారా పిల్లల్లో గ్రోత్ మరియు ఎదుగుదలను పెంచే విధంగా కృషి చేయవచ్చు అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంకో ట్రైనర్ గా( కన్సల్టెంట్) విచ్చేసిన ప్రశాంతి మాట్లాడుతూ మన రాష్ట్రంలో 0-5 సంవత్సరాలలో పిల్లలు పోషకార లోపంతో బాధపడుతున్నారని ఇటువంటి పోషకాహార లోపం అధికమించడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్యశాఖ కలిసి కృషి చేయాలని దీని విషయమై పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషక ఆహారం అందించవలసిన ఆవశ్యకతను గురించి తెలియజేయడం జరిగింది. పిల్లలకు ఆకలి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా 0-6 నెలల పిల్లలకు తల్లిపాలు అందించే విధంగా కృషి చేయాలని ఇక్కడ నేర్చుకున్న అంశాలను అంగన్వాడీ కేంద్రాల్లో అమలు చేసే విధంగా కృషి చేయాలని తెలపడం జరిగింది. సప్లిమెంటరీ సూపర్వైజ్డ్ ఫీడింగ్ ప్రోగ్రామ్ ద్వారా అతి తీవ్ర పోషణ లోపం మరియు పోషణ లోపం ఉన్న పిల్లల్ని గుర్తించడం, పిల్లల ఎత్తు బరువు చూడటం పిల్లల్లో ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం అవసరమైతే అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లల్ని ఎన్ ఆర్ సి సెంటర్ కి రిఫర్ చేయడం మొదలైన కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ కాంతారావు, ప్రవీణ, మెహన్రునిసా, వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, సీనియర్ అసిస్టెంట్స్ జహీరోద్దీన్, రాములు, హెల్త్ సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు, రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ధూమ్ ధామ్‌గా జరిగిన బంటు వేణుగోపాల్ జన్మదిన వేడుకలు

- వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- రక్త దానం చేసిన వేణు మిత్ర బృందం

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులైన సాయిపూర్ ప్రాంతానికి చెందిన బంటు వేణుగోపాల్ జన్మదిన వేడుకలను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు వేణుగోపాల్ మిత్ర బృందం సాయంత్రం పూట సాయిపూర్ ప్రాంతలో ధూమ్ ధామ్ గా నిర్వహించారు అంతకు ముందు జిల్లా స్థాయి ప్రభుత్వ అస్పత్రి లో సాయి పూర్ 11వ వార్డుకు చెందిన 12మంది వేణుగోపాల్ మిత్రులు రక్త దానం చేశారు అస్పత్రి సూపరిండెంట్ రవి శంకర్, బంటు వేణుగోపాల్ మధ్యలో రక్త దానం చేశారు తమ మిత్రుని బర్త్ డే సందర్బంగా 12మంది యువకులు ముందుకు వచ్చి రక్త దానం చేయడం అభినందనీయం అని సూపరిండెంట్ కొనియాడారు అనంతరం జన్మదిన దిన వేడుకలను ధూమ్‌గా నిర్వహించారు కుటుంబ సభ్యులు, బందు మిత్రులు, మిత్రబృందం తో పాటు కాంగ్రెస్ పార్టీ కి చెందిన నేతల మధ్య వేడుకలు జరుపుకున్నారు వేణుగోపాల్ చేత కేక్ కట్ చెహించి బర్త్ డే విశేష్ చెప్పారు ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై వేణుగోపాల్ కు బర్త్ డే విశేష్ చెప్పారు కాంగ్రెస్ పార్టీ కి చెందిన నేతలతో పలువురు పెద్ద సంఖ్యలో హాజరై విశేష్ తెలిపారు తమ జన్మదిన వేడుకలకు హాజరైన సందర్బంగా వేణు గోపాల్ వచ్చిన వారికి ధన్యవాదములు తెలిపారు.



# మరో సరి మంచి తనాన్ని మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ సంపత్ కుమార్

- 159వ సరి రక్త దానం చేసిన డాక్టర్ సంపత్
- అభినందనలు తెలిపిన పలువురు

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఐన డాక్టర్ సంపత్ కుమార్ మరో సరి మంచి తనం మానవత్వన్ని చాటు కున్నారు. తాండూరు ప్రాంతంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ రక్త దానం ఇవ్వడంలో ఎంతో మంచి పేరు సంపాదించుకున్న డాక్టర్ సంపత్ కుమార్ తాజాగా శనివారం నాడు మరో సరి రక్త దానం చేసి 159వ సరికి చేరారు బషీరాబాద్ మండలం కంసన్ పల్లీ గ్రామానికి చెందిన విజయ్ కుమార్ భార్య లక్ష్మి కి మొదటి కాన్పు సందర్బంగా రక్తం అవసరం కావడం ఈ విషయం డాక్టర్ కు తెలుపడంతో వెంటనే తాండూరు లోని జిల్లా స్థాయి అస్పత్రి కి వచ్చి రక్త దానం చేశారు. ప్రతి ఒక్కరు రక్త దానం చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్బంగా డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారికి ఎంతో మేలు జరుగుతుంది అని ఆయన అన్నారు రక్త దానం చేసిన సందర్బంగా పలువురు పెద్ద ఎత్తున డాక్టర్ సంపత్ కుమార్‌ను అభినందనలు తెలిపారు.



**159వ సరి రక్త దానం చేస్తున్న డాక్టర్ సంపత్**

# మహాలక్ష్మి పథకంలో లబ్ది దారులు పేర్లు సరి చేసుకొనుటకు అవకాశం

- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపట్టి న " మహాలక్ష్మి పథకం రూ.500 లకు వంట గ్యాస్ సిలిండర్లు "లో బాగంగా లబ్ది దారులకు వారి పేర్లు, నెంబర్లు సరి చేసుకొనుటకు అవకాశము కల్పిస్తున ట్లు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లిం గ్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్పిజి వినియోగదారుల వివరాల తప్పులను సవరించవలసిందిగా సంబంధిత ఎల్‌పిజి గ్యాస్ ఏజెన్సీలకులకు ఆదేశాలు జారి చేయడం జరిగిందన్నారు. వినియోగ దారుల పేర్లు, నెంబర్లు తప్పుగా ఉన్నచో సంబంధిత గ్యాస్ ఎజెన్సిలకు ఆదార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ తీసుకొని వెళ్లి ఇకెవైసి నమోదు చెయించు కొని తదుపరి ప్రజా పాలన సేవ కేంద్రములందు వార్డు ఆఫీస్‌లలో ఏంపిడిఓలతో నమోదు చెయించుకొవలసిం దిగా ఆయన సూచించారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి వినియోగదారు/లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# జాబ్ మేళాలో 15 మందికి ఉద్యోగాలు

- ఎం. రాధిక – జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ ప్రభుత్వ ఐ.టి.ఐ లో నిర్వహించిన జాబ్ మేళా లో 15 మంది ఉద్యోగాలు పొందారు. బెల్ స్టార్ అనే ప్రైవేట్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ కంపనీలో వీరు ఉద్యోగాలు పొందారు. శనివారం జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ ప్రభుత్వ ఐ.టి.ఐ లో జాబ్ మేళా నిర్వహించిన విషయం తెలిసిందే.. ఈ జాబ్ మేళా లో జిల్లా వ్యాప్తంగా 50 మంది నిరుద్యోగ, యువతీ యువకులు పాల్గొన్నారు. బెల్ స్టార్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ కంపనీ హెచ్.ఆర్ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి,అర్హులైన 15 మంది యువతీ, యువకుల ను ఎంపిక చేసుకున్నారని మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి ఎం.రాధిక వెల్లడించారు. ఇందులో ఇద్దరికి బ్రాంచ్ అకౌంటెంట్ పోస్టులు కూడా దక్కాయని ఆమె పేర్కొన్నారు.

# మేడ్చల్ రూరల్ జిల్లా ఓబీసీ నూతన కమిటి ఎన్నిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అనుబంధ సంస్థ ఓ.బి.సి మోర్చాకు నూతన కమిటీ ఎన్నికైంది. ఓ.బి.సి మోర్చా రూరల్ అధ్యక్షులు మహేందర్ యాదవ్ ఆద్వర్యంలో, దమ్మాయిగూడ లోని తిరుమల గార్డెన్‌లో ఈ నూతన కమిటీని ప్రకటించారు. అలాగే నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మేడ్చల్ బిజెపి రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్ రెడ్డి, రాష్ట్ర ఓ .బి.సి మోర్చా నాయకులు గొంగళ్ల మహేష్, గుండ్ల ఆంజనేయులు, రామోజీ, శ్రీరాములు, శెంకర్, మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చామంతీ బాల్‌రాజ్ ఫాంహౌజ్‌లో గుర్తు తెలియని శవం మర్పల్లి యస్.ఐ సురేశ్.

మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్21)మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామశివారులో సర్వేనెంబర్394 చామంతీ బాల్‌రాజ్ ఫాంహౌజ్‌లో ఓగుర్తు తెలియనీ శవం లభ్యమౌనట్లు మర్పల్లి యస్.ఐ సురేశ్ ఓ ప్రకటనలో తెలిపారు.అదే ఫాంహౌజ్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్న బక్క నాగేశ్వర్‌రావు20 తేదిన పశువులనుమేపుతుండగా ఫాంహౌజ్ పెన్సింగ్ లోపల ఓ గుర్తు తెలియని శవం కనిపించిందనీ పూర్తిగా కుళ్ళిపోయి గుర్తు పట్టలేని విధంగా అస్తి పంజరం మాత్రమే ఉందనీ గత రెండు నెలల క్రితం కనిపించకుండా పోయినట్లు అయితే మర్పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగలరనీ సయ్.ఐ పేర్కోన్నారు. శవాన్ని వికారాబాద్ ప్రభూత్వ ఆసుపత్రీలోప్రీసర్వ్‌చేసినట్లు ఆయన తెలిపారు.

# కోకాపేట్‌లో కోట్లరూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన రెవెన్యూ అధికారులు

– సామాన్యులపై ప్రతాపం.. బడాబాబులపై సానుకూలం.. ఇది రెవెన్యూ అధికారుల పని తీరు – ప్రభుత్వ స్తలంలో నిర్మించిన నిర్మాణాలకు ఇంటి నెంబర్లు ఎలా ఇచ్చారని స్థానికుల ప్రశ్న



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్‌లో చేపట్టిన కూల్చివేతలు సరైనవి కావని స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ సర్వే నెంబర్ 147 లో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదు వచ్చింది. ఆ నిర్మాణాలపై గండిపేట్ మండల రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో గండిపేట్ మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విక్రమ్‌రెడ్డి, సురేష్‌ల ఆధ్వర్యంలో జేసీబీలతో సుమారు 10 నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గండిపేట్ మండలంలోని చాలా ప్రాంతాల్లోప్రభుత్వ స్థలాల జోలికి వస్తే ఊరుకునేది లేదని అన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్ర మించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కూల్చివేతలపై స్థానికుల ఆవేదన...

తమకు గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇళ్ల స్థలాలను కేటాయించిందని, మళ్లీ ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వారే కూల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది స్థానిక ప్రజా ప్రతినిధుల కారణంగా తమ నివాసాలను కూల్చివేస్తారని వారు చేసిన అక్రమాల కారణంగా తాము రోడ్డున పడ్డామని తెలిపారు. కొందరు స్థానిక నాయకులు అండదండలతో ఫేక్‌పట్టాలను సృష్టించి వాటిని విక్రయించడం ద్వారా ఏమి తెలియని తమలాంటి వారు నష్టపోతున్నామని అన్నారు. తాము నిర్మాణాలు చేపట్టిన తర్వాత విద్యుత్ శాఖ నుంచి మీటర్లను మున్సిపల్ నుంచి ఇంటి నెంబర్లను సైతం తీసుకున్నామని వెల్లడించారు. తమ నిర్మాణాలు అక్రమం అయితే మున్సిపల్ అధికారులు ఎలా తమకు ఇంటి నెంబర్లను కేటాయిస్తారని ప్రశ్నించారు. దీంతో పాటు ఇదే ప్రాంతంలో పెద్ద పెద్ద భవనాలను నిర్మించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కేవలం చిన్న నిర్మాణాలు చేపట్టిన తమలాంటి పేదల నివాసాలను కూల్చివేస్తారని తెలిపారు. సర్వే నెంబర్ 147 లో సీపీ ప్లాట్లతో మరిన్ని అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, వాటన్నింటిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. వీటితో పాటు కోకాపేట్‌లో చెరువులో కోట్ల రూపాయల విలువ చేసే విల్లాలను నిర్మించి సంపాదించుకుంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులను నిలదీశారు. కేవలం పేదలపైనే ప్రతాపం చూపిస్తున్నారని బడాబాబుల దగ్గరికి వెళ్లడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల కారణంగానే ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు ప్రత్యామ్నాయం చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




# బడంగ్‌పేట్‌లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం

★బట్టేల్ గుట్ట పార్కు వద్ద చెత్తను శుభ్రం చేయడం



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 21): బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హీ సేవ భాగంగా బట్టేల్ గుట్ట పార్క్ వద్ద పరి సరాలను పరి శుభ్రంగా ఉంచు కోవా లని కార్పొరేషన్ మేయర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహి సేవ 2024 లో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించే కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రఘు తోపాటు ప్రజాప్రతినిధులు లతో కలిసి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం గురించి ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. సదురు బడంగ్పేట్ లోని బట్టేలు గుట్ట పార్కు వద్ద చెత్తను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి. రఘు ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్ద భావి సుదర్శన్ రెడ్డి, భీమిడి స్వప్న గంగారెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, నాయకులు గట్టు బాలకృష్ణ, పెద్దబావి బాబు, సిబ్బంది ఉపాధ్యాయులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత

దాత శేఖర్‌ను అభినందించిన గ్రామస్థులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 21) ః ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్‌గుప్తా అన్నారు. శనివారం చేవెళ్ల మండలం దామరిగిద్దలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు తాగునీటి కోసం కాంగ్రెస్ పార్టీ ఓబీసీసెల్ మండల ఉపాధ్యక్షులు ఘనాపురం శేఖర్ వాటర్ ఫిల్టర్‌ను తండ్రి బాలయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.... విద్యార్థులకు, పాఠశాల అభివృద్ధికి చేయూతానిచ్చేందుకు ముందుకు వస్తున్న దాత ఘనాపురం శేఖర్‌ను అభినందించారు. గతంలో కూడా వాల్ బోర్డులను, వాటర్ డబ్బాలను అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పాఠశాలకు చేయూతానిచ్చేందుకు ముందకు రావాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎప్పుడు ముందుంటానని దాత శేఖర్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు ఎర్రవల్లి మల్లేష్, తెలుగు అంజయ్య, దర్శన్, రాములు, యాదయ్య, రామస్వామి తదితరులు ఉన్నారు.

# గ్రాండ్ గణేశ అవార్డును అందుకున్న లక్ష్మీ నర్సింహ్మా స్వామినగర్ గణేష్ ఉత్సవ కమిటీ




గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) : గణేష్ ఉత్సవాలను పుప్పాలగూడ లక్ష్మీ నర్సింహ్మా స్వామినగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు వెల్లడించారు. హైదరాబాద్ రెడ్ హిల్స్ ఎఫ్‌టీసీసీఐలో జరిగిన గ్రాండ్ గణేశ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేశ అవార్డును లక్ష్మీ నర్సింహ్మా స్వామినగర్ గణేష్ ఉత్సవ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రులలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ అవార్డు తమ కమిటీకి రావడం సంతోషంగా ఉందని వివరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యం

మహాలక్ష్మీ పథకం పేదలకు ఎంతో మేలు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 21) : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని మాజీ సర్పంచ్ పురుషోత్తమ్‌రెడ్డి అన్నారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని రేగడిచిల్కమర్రి గ్రామంలో మహాలక్ష్మీ పథకం ద్వారా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ బాండ్ పంపణి చేశారు . ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని వివరించారు. ఆరు గ్యారంటీ పథకాలు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువనాయకుడు, రవి, మహిళలు గ్రామస్తులు పాల్గోన్నారు.

# సిద్దాపూర్‌లో మాడ్రన్ కాలనీ ఏర్పాటుచేయండి

– మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే వినతి



షాద్‌నగర్, మేజర్‌న్యూప్ : కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో మాడ్రన్ కాలనీ ఏర్పాటు చేయాలని కోరుతూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మంత్రి ని కలసి సిద్దాపూర్ భూముల వ్యవహారం పై చర్చించారు. ఆ ప్రభుత్వ భూముల్లో మాడ్రన్ కాలనీ ఏర్పాటు చేయాలని లిఖిత పూర్వకంగా కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని త్రిశూల్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డును రూ.6.70 లక్షలకు దక్కించుకున్న పి.వెంకట్‌రెడ్డి గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) :

# యువజన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన దుద్దు ప్రణయ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంఛన లేకుండా పని చేస్తామని నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు దుద్దు ప్రణయ్ అన్నారు. శనివారం ఢిల్లీలో యువజన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్‌ను దుద్దు ప్రణయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో బలంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు చేరువ చేయడంతో పాటు పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ మేరకు పార్టీ యువ నాయకులను అందరినీ కలుపుకొని పోతూ పని చేస్తామని వివరించారు.

# ఐక్య కార్యాచరణతో సమస్యలు పరిష్కరించుకుందాం

● ఇప్పుడు మనం కోరుకున్న ప్రభుత్వం వచ్చింది ఓపిక పట్టండి ● ఏలూరి శ్రీనివాస్ టి.జీ.వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ● మేడ్చల్ జిల్లా టి.జీ.వో అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక ● అధ్యక్ష, కార్యదర్శులుగా బి.వినోద్ కుమార్, డా: కురుమూర్తిల ఏకగ్రీవ ఎన్నిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 21)ః గత ప్రభుత్వం ఉద్యోగ సంఘాలను విడదీసి పాలన చేసింది. ఇప్పటికీ కొన్ని కొత్త సంఘాలు పుట్టుకొచ్చి, ఉద్యోగుల మధ్య గందరగోళం సృష్టించే పనిచేస్తున్నాయి. వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కమిటి ఎన్నిక కార్యక్రమం జిల్లాలోని తూంకుంట మున్సిపల్ లోని మొగుళ్ళ వెంకటరామిరెడ్డి గార్డెన్ లో జరిగింది. జిల్లా కమిటీ ఎన్నిక ప్రక్రియను అసోసియేషన్ ట్రెజరర్ ఉపేందర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం డీ.ఏ.లను పెండింగ్ లో పెట్టింది. హెల్త్ కార్డులు విషయం తేల్చలేదు. వోడీలు లేవు. ఉద్యోగులకు గజం జాగా కూడా ఇవ్వలేదన్న విషయాన్ని గమనించాలన్నారు. ఇప్పుడు మనం కోరుకున్న ప్రభుత్వం వచ్చింది. ఉద్యోగుల ఐక్య కార్యాచరణ ను ఏర్పాటు చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఓపిక పట్టండని ఏలూరి శ్రీనివాస్ టి.జీ.వో లను ఉద్దేశించి అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా టి.జీ.వో అసోసియేషన్ ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగా, అన్ని జిల్లాలలో సమావేశాలు, ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. మేడ్చల్ జిల్లాలో జరిగిన సమావేశంలో కొత్త బాడీని ఎన్నుకోవడం సంతోషమని, కొత్త బాడీ నాయకులు అందరినీ కలుపుకుని ముందుకు సాగాలన్నారు. అసోసియేషన్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 75 అనుబంధ ఫోరంలున్నాయని వారి సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా మహిళా అధికారుల సమస్యలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని సమస్యలను ఐక్య కార్యాచరణ ద్వారానే, పోరాటాల ద్వారానే సాధించుకుందాం అని ఏలూరి పిలుపునిచ్చారు. జిల్లాలో ఏమైనా సమస్యలుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి



తీసుకువెళ్లి పరిష్కరించుకునేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ, అసోసియేషన్‌ను బలోపేతం చేయటానికే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఏమైనా సమస్యలుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిస్కరించుకుందామన్నారు. అసోసియేషన్ మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ... 2023 లో బాధ్యతలు చేపట్టి, వివిధ శాఖల అధికారుల సహకారంతో కొన్ని సమస్యలు పరిస్కరింకోంచుకున్నామ న్నారు. అసోసియేషన్ మాజీ ట్రెజరర్ ఉపేందర్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించి, జిల్లా కమిటి ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించారు. ఇందులో అన్ని పోస్టులకు ఒకే నామినేషన్ దాఖలు కావటంతో కమిటి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ప్రకటించారు. కొత్త కమిటి మూడేళ్ల పాటు అమలులో ఉంటుందని కూడా ఆయన వెల్లడించారు.



**మేడ్చల్ జిల్లా టి.జీ.వో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా బి. వినోద్, డా: కురు మూర్తిలు ఎన్నిక:**



కాగా, ఈ సమావేశం 19 మందితో అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకుంది. ఇందులో, టి.జీ.వో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎస్సీ డెవలప్మెంట్ శాఖ అధికారి జి. వినోద్ కుమార్, కార్యదర్శిగా పశు సంవర్ధక శాఖ వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్: కురుమూర్తి లు ఎన్నికయ్యారు. అలాగే, అసోసియేట్ ప్రెసిడెంట్ గా జిల్లా ఆడిట్ ఆఫీసర్ కె. వెంకటేశం, ఉపాధ్యక్షులుగా ఐ.విజయ కుమారి, డి.రవీందర్, ఎం. రఘునందన్ గౌడ్, జాయింట్ సెక్రటరీగా విష్ణు వర్ధన్ రావు (ఎఫ్.ఆర్.వో), ఎం.అర్చన, ఆర్.ఎం.వి ఆనంద రావు, ట్రెజరర్‌గా డి. కరుణాకర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. అలాగే, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సి.హెచ్.రమేష్, పబ్లిసిటీ సెక్రటరీగా డా: ఈ.సత్యనారాయణ, ఆఫీసు సెక్రటరీగా ఎన్.సాయి కృష్ణా, కల్చరర్ సెక్రటరీగా బి.నాగమణి, స్పోర్ట్స్ సెక్రటరీగా పి.శంకరయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డా: శ్యామల హెచ్.నాయుడు, డా: ఎస్.స్వాతి, పి. డాలిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక పత్రం స్వీకరించిన అనంతరం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి. వినోద్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర అసోసియేషన్ సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి



గ్యాస్ సబ్సిడి పత్రాలను అందిస్తున్న రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 21): మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి అన్నారు. శనివారం కొడంగల్ పట్టణంలోని చౌకధరల దుకాణం-2లో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం రూ.500 కే గ్యాస్ సిలిండర్ సబ్సిడి పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారికి రూ.500కే గ్యాస్ సిలిండర్‌లు అందించడం జరుగుతుందన్నారు. జాబితాలో లేని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. యావత్తు తెలంగాణలో ఉన్న ఆడపడుచులందరి ఆశీస్సులతో ఏర్పడిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతీ పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, రాజేందర్, కౌన్సిలర్‌లు శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, రమేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్కల నియంత్రణకు చర్యలు

## కొడంగల్ పశువైద్యాధికారి నోహ




కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 21): కుక్కల జనన నియంత్రణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశాల మేరకు కొడంగల్ పశువైద్యశాలలో జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పశువైద్యాధికారి నోహ శనివారం తెలిపారు. కుక్క కాటుతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని, కుక్కల బెడదతో ప్రజలు ఎంతో భయాందోళనకు గురవుతుండటంతో కుక్కల సంతానోత్పత్తిని తగ్గించే దిశగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలకు సంబంధించి టేబుల్స్, లైట్లు సమకూర్చుకోవడంతో పాటు పరికరాలు, ఇంజక్షన్‌లు, మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. త్వరలోనే కొడంగల్‌లో ఏర్పాటు చేసిన జంతు జనన నియంత్రణ కేంద్రంలో శస్త్ర చికిత్సలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

# వృద్ధ మహిళను ఆత్యాచారం చేసిన నిందితుల అరెస్టు

## • రిమాండ్‌కు తరలింపు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః ఓ వృద్ధ మహిళను ఆత్యాచారం చేసిన కేసులో మేడ్చల్ నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సీఐ అద్దాని సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలం బండమాదారం గ్రామంలో 64 సంవత్సరాల వృద్ధ మహిళ అత్యాచారానికి గురైందని సమాచారం అందుకున్న మేడ్చల్ పోలీసులు ఆమెను చికిత్స నిమిత్తం 108 అత్యవసర వాహనంలో మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీఐ సత్యనారాయణ, మహిళా ఎస్ఐ పల్ల అనిత ఆసుపత్రికి చేరుకుని బాధితురాలిని పరామర్శించారు. మహిళా ఎస్ఐ బాధితురాలి వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. గ్రామంలో ఆమె ఓంటరిగా నివాసం ఉంటుంది. ఆమె నివాసం పక్కనే విద్యుత్ పోల్ మెన్ గా పనిచేసే వెంకట్ రావు (26) నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం వెంకట్ రావు మహిళా వద్దకు వెల్లి నా భార్య ఊరుకి వెళ్ళింది. నా కూతురు కోసం అన్నం వండి పెట్టమని కోరాడు. సరేనని ఆ మహిళా వెంకట్ రావుతో అతడి ఇంటికి వెల్లి బియ్యం వండింది. ఇంతలోనే రాయిలాపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ నవాజ్ (20) విద్యుత్ మీటర్ రీడింగ్ నమోదు చేసే యువకుడు వెంకట్ రావు ఇంటికి విచ్చేశాడు. ఇద్దరు కలిసి ఇంటి బయట మద్యం సేవించారు. అప్పటికే బియ్యం వండేసిన వృద్ధ మహిళా వెంకట్ రావు కూతురుకు భోజనం వడ్డించింది. తన పని ముగిసిందని తాను ఇంటికి వెళ్తానని మహిళ వెంకట్ రావుతో చెప్పింది. మా ఇద్దరికి కూడా భోజనం వడ్డించి తన కూతురుతో పాటు రాత్రి ఇక్కడే నిద్రపోవాలని కోరాడు. తొలుత ఆమె నిరాకరించిన తరవాత ఒప్పుకుంది. ఈ నేపథ్యంలో ఇద్దరు నిందితులు ఆమెను మద్యం సేవించాలని బలవంతం చేశారు. ఆమె ససేమిరా అంటూ నిరాకరించింది. బలవంతంగా ఆమెతో మద్యం తాగించారు. ఇంతలో ఆమె మద్యం మత్తులోకి జారుకుంది. వెంకట్ కూతురు పక్కనే వృద్ధ మహిళా నిద్రపోయింది. ఆమె పూర్తిగా నిద్రలోకి జారుకోగానే వెంకట్ రావు లైట్లు ఆర్పివేసి మహిళపై బలవంతంగా అత్యాచారం చేశాడు. ఆ తరువాత నవాజ్ కూడా ఆమెను బలవంతంగా అత్యాచారం చేశాడు. మత్తులో ఉన్న మహిళ అరుపులు కేకలు వేయలేక నిస్సహాయ స్థితిలో ఉండిపోయింది. ఈ



క్రమంలో మహిళకు రక్తస్రావమైంది. ఆ తరవాత నవాజ్ రాయిలాపూర్ గ్రామానికి వెళ్లిపోగా వెంకట్ రావు తన కూతురిని తీసుకుని తన సోదరి ఇంటికి వెళ్లి అక్కడే నిద్రపోయాడు. ఉదయం వెంకట్ రావు తన ఇంటికి వచ్చి చూడగా మహిళ స్పృహ లేకుండా అలాగే ఉండటాన్ని చూసి పారిపోయాడు. కొద్ది సేపటి తరవాత భాదిత వృద్ధ మహిళ వంటి నొప్పులతో, నిస్సత్తువగా రక్తపు మరకలతో తన ఇంటికి చేరుకుంది. ఇరుగు పొరుగు వారు గమనించి ఎం జరిగిందని విచారించగా మహిళ రోదిస్తూ జరిగిన ఘోరాన్ని వివరించింది. దింతో వారు 100 నంబర్ ఫోన్ చేసి పోలీసులకు సమాచారమివ్వడంతో 108 అత్యవసర వాహనంలో మహిళను మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. కాగా పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను మేడ్చల్ పోలీసులు మేడ్చల్ బస్సు డిపో వద్ద తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. పీఎస్ కు తరలించి తమదైన శైలిలో విచారించగా నేరాన్ని అంగీకరించారని సీఐ తెలిపారు. నిందితులిద్దరు వెంకట్ రావు, సయ్యద్ నవాజ్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ అద్దాని సత్యనారాయణ తెలిపారు. రెండు రోజుల వ్యవధిలోనే నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడంతో మేడ్చల్ జోన్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి మేడ్చల్ డివిజన్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సత్యనారాయణ, సిబ్బందిని అభినందించారు.

# సివిల్ ఎస్ఐ జబీనా బేగంకు సన్మానం

● బీనా బేగమును సన్మానించిన చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామం నుంచి నిరుపేద కుటుంబానికి చెందిన ఎం.డి షరీఫ్ కుమార్తె జాబీనా బేగం నిరుపేద కుటుంబం నుంచి వచ్చి తన కుటుంబ కష్టాలను అధిగమించి సివిల్ ఎస్సైగా ఎన్నికై ట్రైనింగ్ పూర్తి చేసుకొని సివిల్ ఎస్ఐగా ఎన్నికైన సందర్భంగా ఎం.డి జాబీనా బేగమును చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ వారి ఇంటికి వెళ్లి ఎస్ఐ ఉద్యోగాన్ని సాధించిన జాబీనా బేగం ను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఉద్యోగ రీత్యా మంచిగా పనిచేసే తన పుట్టిన మండలానికి, గ్రామానికి మంచి పేరు తేవాలని అభినందించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన స్పీకర్



మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్21)మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేఖర్‌గుప్తా అనారోగ్యంతో మరణించగా,మండల కేంద్రానికి చెందినపులుమద్ది చంద్రమ్మ కూడా అనారోగ్యంతో మరణించడంతో వారి,వారి కుటుంబాలనుస్పీకర్‌జి.ప్రసాద్‌కుమార్ పరమార్శించారు. చంద్రమ్మ మనుమడు పుట్టిన నుండి బుద్ది మాంద్యంతో ఉండి చికిత్సకోసం అనేకాసుపత్రులను తిరిగి ఆర్ధికంగా ఎంతో నష్టపోయామనీ తమను ఆదుకోవాలనీ స్పీకర్‌ను పి.చెంద్రశేఖర్ లక్ష్మిలు మొరపెట్టుకోగా ఇప్పుడు మొదట రేషన్‌కార్డులుఇస్తూన్నామనీ ఆతర్వాత తమ వంతుగా సహాయం చేస్తామనీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సాయన్న,నాయకలు రాములు యాదవ్ సుభాష్‌యాదవ్,రామేశ్వర్, ఖలీం,ఎం,సురేశ్,పార్టీ అధ్యక్షుడు టి.సురేశ్, నర్సింగ్, మల్లేశ్, తదితరులు పాల్గోన్నారు. ప్రభాకర్‌గుప్తను పరమార్శించిన పలువురు



ఎమ్మెల్యేలు.మండల కేంద్రానికి చెందిన బిఆర్‌యస్ నాయకులు ప్రబాకర్‌గుప్తా తమ్ముడైనా శేఖర్‌గుప్తా ఇటీవల అనారోగ్యంతో మరణించగావారి కుటుంబాన్ని మా.ఈ ప్రజాప్రతినిధులు జి.సంతోష్‌రావు, శగదీశ్వర్‌రెడ్డి, వంభీపూర్‌రాజు, డాక్టర్ మెతుకుఆనంద్‌వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియ చెప్పారు. ఈకార్యక్రమంలో నాయకలు శ్రీకాంత్‌రెడ్డి, మొహన్‌రెడ్డి, రాచయ్య, అశోక్,గఫార్, గోపాల్‌రెడ్డి,రమేశ్‌మిత్ర సోయేల్, పాండు,పాండు,తదితరులు పాల్గోన్నారు.

పేద మధ్య తరగతుల ప్రజలకు అండగా ఉండేది

# ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమే...

- త్వరలోనే వివిధ పథకాలు
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః పేద మధ్య తరగతుల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండ దండగా ఉంటుంది అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు మున్సిపాలిటీలోని ఇందిరమ్మ, రాజీవ్ కాలనీ లలోనీ ఇళ్లకు వైట్ పనులు ప్రారంభం తో పాటు ఇరవై లక్షల రూపాయల తో చేపట్టే పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి అని అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు అన్నీ హామీలు అమలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. త్వరగా నే ఇల్లు లేని వారికి ఇన్లు, తెల్ల రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చెర్మన్ స్వప్న, మార్కెట్ కమిటీ చెర్మన్ బాలరాజ్, కౌన్సిలర్స్ వెంకన్న గౌడ్, నీరజ, ప్రభాకర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## చిన్నరులకు జ్ఞాపకశక్తి పెంపొందించే రంగు ఎరుపు



ఘనంగా ఎరుపు రంగు దినోత్సవంలో చిన్నారులు

కొందుర్గు,మేజర్ న్యూస్( సెప్టెంబర్ 21 ): చిన్నారులకు జ్ఞాపకశక్తి పెంపోందించే ఎరుపు రంగు దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి టాలెంట్‌పాఠశాలలో ఆవరణలో రెడ్ డే కార్యక్రమానికి ముఖ్యఅథిదిగా ఎమ్.ఎ. సత్తార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాద్యాయులు నవీన్‌కుమార్ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులకు విశ్వంలో ఉన్న రంగుల ప్రత్యేకత గురించి వివరించారు. అన్ని రంగులలో కన్నా ఎరుపు రంగు గొప్పదనం గురించి వివరిస్తూ ఎరుపురంగు దినోత్సవం ప్రత్యేకతను చిన్నారులకు తెలిపారు. చదువుపట్ల ఎరుపు రంగు చిత్రాలు చూడడం వల్ల విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెంపొందుతుందని అన్నారు. చిన్నారులు ఎరుపు రంగుల దుస్తులలో పాఠశాలకు రావడంతో అందరిని కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాద్యాయులు పాల్గోన్నారు.

భార్య కాపురానికి రాలేదని...

# భర్త ఉరేసుకొని ఆత్మహత్య

కోట్‌పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః భార్య కాపురానికి రాలేదని భర్త ఇంట్లో చున్నీతో ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన కోట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కోటపల్లి ఎస్సై స్రవంతి తెలిపిన వివరాలు ప్రకారం... మోతుకుపల్లి గ్రామానికి చెందిన బేగరి నరసింహులు (42), మృతుని భార్య హేమలత తో కొంతకాలం క్రితం వివాహం జరిగింది.



మృతుడు నరసింహులు

గత కొంతకాలం సంసార సాగరం సాఫీగా సాగింది. ఇద్దరి మధ్య చిన్నపాటి గొడవ రావడంతో భార్య హేమలత వారి పుట్టింటికి వెళ్ళింది. ఏమాత్రం భర్త వద్దకు రాకపోగా మనస్థాపానికి గురైన భర్త నర్సింలు శుక్రవారం సాయంత్రం తన ఇంట్లో చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుని తమ్ముడు ఆనందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## ట్రై అథ్లన్ పోటీలో గోల్డ్‌మోడల్ సాధించిన గౌతాపూర్ గ్రామ విద్యార్థిని సాయి శ్రీ



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21)ః ట్రై అథ్లన్ పోటీలో గౌతాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని గోల్డ్ మోడల్ సాధించారు. తాండూరు మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన కొనింటి స్వాతి- సురేష్ కుమార్ దంపతుల కూతురు కొనింటి సాయి శ్రీ హైదరాబాదులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో విద్యను అభ్యసిస్తుంది.

ఈమె చదువుతో పాటు క్రీడలలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ నీటిలో భాగంగా ట్రై అథ్లన్ పోటీలో 2088 పాయింట్‌లతో సాయిశ్రీ గోల్డ్ మోడల్ సాధించారు. అక్టోబర్ 19,20,21, తేదీలలో జరగబోయె జాతీయి స్థాయి పోటీకి ఎంపికవ్వడంతో ప్రిన్సిపల్ జోషాఫ్ ఫసాలా, కోచ్ పిఈటి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అంబేద్కర్, జగ్జీవన్ రావు జ్ఞాన జాతరను ఘనంగా జరుపుకుందాం



కరపత్రమును విడుదల చేస్తున్న నిర్వాహకులు

కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21): మహనీయుల ఆశయ సాధనకై అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ జ్ఞాన జాతరను ఘనంగా జరుపుకుందామని జ్ఞాన జాతర నిర్వాహకులు కొమ్మ గళ్ళ నరసింహ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో జ్ఞాన జాతర కరపత్రమును విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్, పూలే జ్ఞాన జాతర బహుజన సైరన్ రథయాత్రల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాలని వారు సూచించారు. అక్టోబర్ 14న కందుకూరు మండల కేంద్రంలో టంకరి రామిరెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించే జ్ఞాన జాతర మహాసభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పెద్దరామయ్య, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ద కంద నరసింహ, బుడ్డోని నరసింహ, అందుగుల కృష్ణయ్య, చేరిగా రాములు, బైండ్ల కృష్ణ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వినాశకాలే విపరీతబుద్ధి

– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ : తిరుపతి స్వామి వారి ప్రసదమైన లడ్డూ పై నెలకోన్న వివాదం చాలా బాధాకరమైన విషయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. దేవుడి ప్రసాదాన్ని కల్తీ చేసి కోట్లాదిమంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయడం సరికాదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వెంకటేశ్వర స్వామికి భక్తులు ఉన్నారని, తిరుపతి లడ్డూ ఎంతో ప్రతిష్ట కలదని అన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామితో పెట్టుకుంటే ఎవరూ బాగుపడరన్నారు. వినాశకాలే విపరీత బుద్ధి అని అందుకే గత ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సిపికి 171 సీట్లు వస్తే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లు వచ్చాయన్నారు. ఇలాంటి సంఘటనలను ఆయా ప్రభుత్వాలు తీవ్రంగా పరిగణించి కఠినంగా వ్యవహరించాలని అన్నారు.



# కొత్త షెడ్డుకు - పాత షెడ్డు ఐరన్ రాడ్లు

● నాణ్యత ప్రమాణాలు పాటించచన మున్సిపల్ అధికారులు ● అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు



డంపింగ్ యార్డులో నిర్మిస్తున్న షెడ్డు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21)ః వికారాబాద్ మున్సిపల్‌లో గత కొంత కాలంగా నిధులు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలకు రోజు రోజుకు బలం చేకూరుతుంది. ఈ నిధులను పక్కదారి పట్టించడంలో పాలకుతో పాటు మున్సిపల్ అధికారుల పాత్ర కీలకంగా ఉందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇందులో కమీషన్‌లకు కక్కుర్తి పడి పాలకులు, అధికారులు వాటాలు ఒప్పందం చేసుకొని వారికి అనుకూలమైన కాంట్రాక్టర్‌లకు పనులు అంటగడుతున్నారని పలువురి కాంట్రాక్టర్ల వాధన. కొందరు పాలకులు అధికారులతో కుమ్మక్కై మున్సిపల్ ఖాతాలను ఖాళీ చేసేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారం రోజుల క్రితం వినాయ నిమజ్జనానికి గల ఏర్పాట్లను టెండర్ ప్రక్రియల్లో గందరగోళం ఏర్పడి సంగతి తెలిసిందే. మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా తమ అనుకూలమైన వ్యక్తులు టెండర్‌లను అంటగడుతున్నారని, తమపై అధికారులు వివక్ష చూపుతున్నారని సదురు కాంట్రాక్టర్లు మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. తాజాగా మరో సంఘటన వెలుగులోకి వచ్చింది.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డంపింగ్ యార్డులో తడి పొడి చెత్త వేరు చేసేందుకు షెడ్డు నిర్మించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఈ డంపింగ్ యార్డు నిర్మించేందుకు రూ. 5 లక్షల నిధులు కేటాయించారు. ఇదే అదునుగా భావించి మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా వారికి అనుకూలమైన కాంట్రాక్టర్‌కు ఈ పనులు అప్పజెప్పడమే కాకుండా 2014లో బుగ్గ రామలిగేశ్వర స్వామి టెంపుల్ వద్ద నిర్మించిన డంపింగ్ యార్డ్ షెడ్డును ఇక్కడికి తరలించి పాత మెటిరియల్‌ను ఇక్కడ వాడడంతో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 11 సంవత్సరాలుగా ఎండా వానకు తూప్పుపట్టిన షెడ్డును నాణ్యత పరిమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా కొత్త షెడ్డు నిర్మించడంలో అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలా తుప్పు పట్టిన ఐరన్ రాడ్లను వాడడంతో అక్కడ పని చేసే వారికి ప్రమాదం జరిగే అవకాశాలు లేకపోలేదని పలువురు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# బావిలో పడి వ్యక్తి మృతి



నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21)ః ప్రమాదవ శాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎల్లకొండ గ్రామంలో చోటుచేసుకుంది. నవాబ్ పేట్ ఎస్ఐ కె. అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామానికి చెందిన చాకలి వెంకటయ్య (40) అదే గ్రామానికి చెందిన అతనికి సంబందించిన వారు మృతి చెందారు. అతని అంత్యక్రియలు అనంతరం గ్రామ సమీపంలో గల ఓ వ్యవసాయ బావి వద్ద స్నానానికి వెళ్ళాడు. బావిలో ప్రమాదావశస్తూ జారిపడి ఈతరాక మృతి చెందాడు. మృతునికి భార్య పార్వత మ్మ ఇద్దరు పిల్లలు ప్రణతి (14)అఖిల్ (12) ఉన్నారు.అతని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో

# ప్రజలంతా భాగస్థులు కావాలి

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి


దేవాలయం పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 21) : స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో ప్రజలంతా భాగస్థులు కావాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ దేవాలయంలో శనివారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా దేవాలయం పరిసరాలను పారిశుధ్య కార్మికులతో కలసి పరిశుభ్రం చేశారు. ఈ మేరకు చైర్మన్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సుభాష్, పారిశుధ్య సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

● మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు గ్యాస్ సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుంది ● ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి


సబ్సిడీ పత్రాలను అందజేస్తున్న దృశ్యం

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21)ః మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ పత్రాలను తాండూరు మండల పరిధిలోని 33 గ్రామాల మహిళలకు అందించే కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమని ఆదిశక్తి, పరాశక్తి, మహిళా శక్తి అని అన్నారు 1994కి పూర్వం మహిళలు వంటింటికే పరిమితమై భయటికి రావాలంటే భయపడే స్థాయి నుండి నేడు కుటుంబ ఆర్థిక పరిస్థితితో పాటు దేశ ఆర్థిక పరిస్థితిని మార్చే స్థాయికి మహిళలు ఎదిగారని అన్నారు. పట్టుదలతో నిజాయితీతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని మహిళా సమైఖ్యల అభివృద్ధికి తాను అన్నివిధాల సహకరిస్తానని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సోనియా గాంధీ విముక్తత తెలపడంతో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజా పాలన అందిస్తూ మహిళలకు ఎంతో ఆర్థికంగా ఎదిగే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీ కార్డుకు ఎంత ప్రాధాన్యత ఉందో ప్రజాపాలన కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కార్డును 10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. 2018 నుండి 2023 రెండు లక్షల రూపాయలు వరకు తీసుకున్న రైతుల కు ప్రజా పాలన ప్రభుత్వం మాపిచేసిందని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికి దక్కుతుందని గుర్తు చేశారు. 10 కోట్ల అప్పు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్, ఉత్తమ్ చంద్, తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రామచందర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, జగదీష్, చెంగోల్ రాము, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్ అనిల్ కుమార్ పురుషోత్తం రెడ్డిహర్షవర్ధన్ రెడ్డి,మేఘనాథ్ గౌడ్, సిరా రామప్ప, అధికారులు ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎమ్మార్వో తారా సింగ్,మహిళలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నాగారంలో భాజపా సభ్యత్వ నమోదు

## ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్,21):నాగారం మున్సిపాలిటీలో ప్రారంభించిన బీజెపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభిస్తోందని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... బిజెపి సభ్యత్వం పొందడానికి ప్రజలు ఆత్రుతతో ఉన్నారు. వారికి నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల గౌరవం ఉందని, ప్రజలకు అందిస్తున్న అద్భుత పథకాలను ప్రజల వద్దకు చేర్చాలి అన్నారు. అలాగే నాగారం చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ..... నాగారం మున్సిపాలిటీలు గత పార్లమెంటు పోలైన ఓట్ల కంటే రెట్టింపు సంఖ్యలో సభ్యత్వం నమోదు అవుతుందని తెలిపారు. అంకితభావంతో పనిచేసి,అత్యధిక శాతం సభ్యత్వ నమోదు నాగారం మున్సిపాలిటీ నుండి ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి రూరల్ జిల్లా అధ్యక్షులు పటోళ్ల విక్రమ్ రెడ్డి,మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు వేణు గోపాల్,కౌన్సిలర్ తిరువెంగల లక్ష్మీ వేణు,బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ అసెంబ్లీ కాంటెస్టెంట్ సభ్యులు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,మాజీ జడ్పిటిసి సురేష్, రాష్ట్ర, జిల్లా సీనియర్ నాయకులు, మున్సిపల్ పదాధికారులు పాల్గొన్నారు.



# ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా దొబ్బల శ్రీశైలం

కీసర, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 21): ఓబీసీ మోర్చా రూరల్ జిల్లా ఉపాధ్యక్షులుగా దొబ్బల శ్రీశైలం నియమితులయ్యారు.1997లో ఆరెస్సెస్‌లో చేరి జాతీయ వాద రాజకీయాలకు ఆకర్షితులై 2000 సంవత్సరలం లో బీజేపీ లో చేరి తిమ్మాయిపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులుగా ఉమ్మడి కీసర మండల ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అంచెలంచెలుగా ఎదిగి పార్టీలో వివిధ బాధ్యతలుగా నిర్వహించడం జరిగింది. 2006, 2014 లో తిమ్మాయి పల్లి ఎంపిటిసిగా పోటీ చేసి కొద్దీ ఓట్లతో ఓడిపోవడమయినది. 2019లో తిమ్మాయిపల్లి 5వ వార్డు సభ్యుడిగా గెలిచి ప్రజా క్షేత్రంలో ప్రజాసమస్యలపై పోరాడి గతంలో బీజేపీకి చిరునామాగా ఉన్న తిమ్మాయిపల్లిలో బీజేపీ బలోపేతంకి అవిశ్రాంతంగా పనిచేస్తున్న దొబ్బల శ్రీశైలంను గుర్తించిన జిల్లా పార్టీ నాయకత్వం ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీశైలంని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ... ఓబీసీల సమస్యల సాధనకు పోరాటం చేస్తానని అదే విధంగా పార్టీ పదవి నాకు రావడానికి సహకరించిన పార్టీ సీనియర్ నాయకులకి ధన్యవాదములు తెలియజేసారు. జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన దొబ్బల శ్రీశైలంను బీజేపీ నాయకులు ఎంపిటిసి సింగిరెడ్డి



వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాగుల అశోక్ ముదిరాజ్, అసెంబ్లీ కో కన్వీనర్ బోడ శ్రీనివాస రావు, మండల ప్రధాన కార్యదర్శి కోల బాల్ రాజ్ యాదవ్, జిల్లా యువమోర్చ ఉపాధ్యక్షులు నల్ల వెంకట్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు.

## స్వచ్ఛతా హి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 21 ) : షాబాద్ మండల పరిధిలో మరియు మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో స్వచ్ఛత హి సేవ పక్షోత్స వాలు నిర్వహించారు. ఈ కార్య క్రమం లో భాగంగా మండల కేం ద్రంలోని పైల్వాన్ చెరువు బతుకమ్మ ఘాట్ దగ్గర ఉన్న పరిసరాలను శు (భ˘వ రి చా రం. ఈ కార్యక్రమంలో షాబాద్ గ్రామపంచాయతీ కార్యదర్శి అనితతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. కుర్వగూడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పర్వీన్ బేగం గ్రామస్తులందరితో కలిసి వీధులలో ఉన్న పరిసరాలను శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో వి ఒ అధ్యక్షురాలు కల్పన, సిసి బాలరాజ్, బి ఓ ఏ పద్మమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ముద్దెంగూడ మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 21 ) :పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని ముద్దెంగూడ మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామంలో చేవెళ్లకు చెందిన పట్నం మహేందర్రెడ్డి మెడికల్ కళాశాల వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 269 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 42 మందికి వారం రోజుల తరువాత ఆసుపత్రికి తీసుకువెళ్లి మెరుగైన వైద్యం అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాలను పేదలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు ప్రభుత్వం కషి చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది. గ్రామస్తులు తదితరులున్నారు.

## దసరా అనగానే గుర్తొచ్చేది.. జమ్మి చెట్టు

- శనీశ్వరునికి తనకు ఇష్టమైన వృక్షం, నమ్మకం
- పి ఆర్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మి మొక్కలు పంపిణీ
- ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్తా



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 21): దసరా సంబరాలు అనగానే హిందువులకు గుర్తుచేది, జమ్మి చెట్టు అని పి ఆర్ జి ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్తా అన్నారు. శనివారం %ూ=+% ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జమ్మి చెట్టు పాబిసి కుటుంబానికి చెందినది. హిందువులు ఈ చెట్టును విశేషంగా పూజిస్తారు. జాతకములో శని దోషం తొలగాలంటే జమ్మి చెట్టు ను పూజించాలని కోరారు. మన ఇండ్లలో ఆనందం, శ్రేయస్సు, సానుకూలత తీసుకురావాలంటే రకరకాల చెట్లను పెంచుతాం. కానీ శనీశ్వరునికి తనకు ఇష్టమైన చెట్టుగా భావిస్తారు. ఈ చెట్టును తన ఇంట్లో నాటడం వలన శనీశ్వరునికి ఆశీస్సులు చెక్కు చెదరకుండా ఉంటాయని , వాస్తు దోషాలు తొలగిపోతాయని వారి నమ్మకం. పౌండేషన్ ద్వారా నానక్ నగర్, కొత్తపల్లి గ్రామాలకు జమ్మి మొక్కలను పంపిణీ చేశారు. జమ్మి మొక్కలు కావలసిన వారందరూ తన ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేందర్ గుప్తా పాల్గొన్నారు.

## బీడును మోడరన్‌గా మలచాలని మంత్రి పొంగులేటికి వినతి

★సిద్ధాపూర్ ప్రభుత్వ భూముల్లో మాడ్రన్‌కాలనీ ఏర్పాటుకై మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే వినతి



కొత్తూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21): కొత్తూర్ మండలం సిద్ధాపూర్ గ్రామశివారులోని ప్రభుత్వ భూముల్లో మాడ్రన్ కాలనీని ఏర్పాటుచేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో మంత్రి చాంబర్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి సిద్ధాపూర్ ప్రభుత్వ భూముల వ్యవహారాన్ని ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంత్రికి లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేసినట్లు వెల్లడించారు. తన వినతిపై మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి తెలిపారు.

## లబ్ధిదారులకు వంట గ్యాస్ మంజూరు పత్రాల అందజేత



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 21):అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు శనివారం ఆమనగల్లు మండలం శంకర్‌కొండ తాండలో లబ్ధిదారులకు మంజూరైన మహాలక్ష్మి వంటగ్యాస్ ధ్రువీకరణ పత్రాలను రేషన్‌డీలర్, స్థానిక నాయకులతో కలిసి గ్రామ కార్యదర్శి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు కాలుష్య రహిత వంట గ్యాస్ అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బిపిఎల్‌కు దిగువన ఉన్న కుటుంబాలకు రాయితీపై 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నట్లు చెప్పారు. పంపిణీ ప్రక్రియను ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు, రేషన్ డీలర్లకు అప్పగించినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయ, డీలర్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు విజయ్ రాథోడ్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

★మండల పరిషత్‌లోని కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పించిన పద్మశాలి సంఘం నాయకులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 21):స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఆమనగల్లు పట్టణంలో పద్మశాలీ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పద్మశాలీ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, పద్మశాలి సంఘం నాయకులు గుర్రం కేశవులు, అవ్వారి శివలింగం, అప్పం శ్రీను, గాజుల శ్రీను, ఎంగలి రమేష్, వెంకటేష్, శ్రీను, అప్పి, వాసు, ఈశ్వరయ్య,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విఘ్నేశ్వర కాలనీలో నెలకొల్పిన గణనాధుని లడ్డును రూ.70,209 లకు వేలంపాటలో దక్కించుకున్న జగ్గు మంత్రి భానుప్రకాష్ గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 21) :

## బడంగ్‌పేట్ కమిషనర్ జి. రఘుకు వినతి

★ ప్రభుత్వ పార్కు, ఖాళీ స్థలాలని గుర్తించి సూచిక బోర్డులను పెట్టాలి
★పార్కులు కబ్జాకు గురికాకుండా ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలి
★బీజేవైఎం అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 21): ప్రభుత్వ పార్కు, ఖాళీ స్థలాలు గుర్తించి సూచిక బోర్డు లను పెట్టి వాటిని కబ్జా కాకుండా కాపాడాలని కమిషనర్ జి. రఘు కు వినతి అందజేశారు. శనివారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎం సి ఆర్ కాలనీలోని ఒక లేఔట్లో ప్రజల అవసరాల నిమిత్తం మూడు చోట్ల ఓపెన్ ప్లేసులు వదిలివేయడం జరిగిందని ఇట్టి ఓపెన్ ప్లేసులు వైశాల్యం 2,160 గజాలు అని వీటిని కబ్జాకి గురి కాకుండా వెంటనే ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని ఖాళీ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ జీ.రఘు కు వినతి పత్రాన్ని సమర్పించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి సందర్భంగా మాట్లాడుతూ.... కేవలం ఎం సి ఆర్ కాలనీలోనే కాకుండా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని పార్కు స్థలాలు ఓపెన్ ప్లేస్ లను గుర్తించి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా యువమోర్చా నాయకులు ఇల్లెందుల సాయి సంతోష్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం నాయకులు శివప్రసాద్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ 2024లో "పోషణ్ అభియాన్" శ్రమదానం ,, పోలింగ్ స్టేషన్ పర్యవేక్షణ





కేశంపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 21): మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ లలో స్వచ్ఛత హి సేవ 2024, పక్షోత్సవాలు, స్వభావ స్వచ్ఛత–సంస్కార్ స్వచ్ఛత , అనే నినాదంతో కార్యక్రమాలు శ్రమదానం, పోషణ్ అభియాన్, పోలింగ్ స్టేషన్ పర్యవేక్షణ , శ్రమదానం, విజయవంతం గా నిర్వహించామని ఎంపీడీవో తెలిపారు.

శనివారం చౌల పల్లి గ్రామంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి,మరియు ఎంపీఓ కిష్టయ్య , పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పాల్గొని, గ్రామపంచాయతీ ఎన్నికల కొరకు కోనాయిపల్లి, చౌవులపల్లి ,భోదునం పల్లి ,లేమామిడి, నిడుద వెల్లి , పోలింగ్ స్టేషన్లను సందర్శించి పరిశీలించి న ఎంపీడీవో, ఎంపీ ఓ మరియు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. నిడుద వెల్లి గ్రామంలో "పోషణ్ అభియాన్"ఇంటింటా పోషణ సంబరాలు, జన చైతన్యం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి దివ్య సింగ్ మరియు క్లస్టర్ అంగన్వాడి టీచర్లు పాల్గొని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారని ఎంపీడీఓ రవిచంద్రకుమార్ రెడ్డి తెలిపారు.

